Yuvatharam Telugu Daily

RNI APTEL/25/A2839

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

తెలుగు దినపత్రిక

**విలేఖరులు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749
7013007309



2లో

**రాష్ట్రంలో 5 వేల మినీలు అంగన్వాడీలుగా మార్పు : మంత్రి సంధ్యారాణి**

ప్రచురణ : అనంతపురం , కర్నూలు, సంపుటి : 01 సంచిక : 54 , పేజిలు : 08, వెల రూ. 4 రూ/ బుధవారం 26 - 11 - 2025

## భగ్గుమన్న ఆఫ్ఘన్ - పాక్ సరిహద్దు.. డ్రోన్ దాడుల్లో 10 మంది మృతి

మళ్లీ భగ్గుమన్న ఆఫ్ఘన్-పాక్ సరిహద్దు

మృతుల్లో 9 మంది చిన్నారులు

ఇరు దేశాల మధ్య మరోసారి పెరిగిన ఉద్రిక్తతలు



ఆఫ్ఘనిస్థాన్ - పాకిస్థాన్ సరిహద్దుల్లో మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొంది. ఆఫ్ఘన్ వాణిజ్యమంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజజ్ ప్రస్తుతం భారత పర్యటనలో మిగతా 2లో

## నెతన్యాహు భారత పర్యటన రద్దు

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన రద్దైంది.

ఇటీవల జరిగిన ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా నెతన్యాహు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.




ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన రద్దైంది. ఇటీవల జరిగిన ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా నెతన్యాహు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. నెతన్యాహు భారత్ పర్యటన రద్దవడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. మిగతా 2లో

## మదర్సాలలో గదిని నిర్మించలేని మూర్ఖులు.. బాంబులు తయారు చేయడం నేర్పిస్తున్నారు



- ఢిల్లీలో ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడి నేపథ్యంలో గత కొద్ది రోజులుగా దేశంలో మదర్సాలపై తీవ్రమైన చర్చ జరుగుతోంది.
- విద్యాబుద్ధులు నేర్పాల్సిన మదర్సాల్లో ముస్లింలకు దేశంపై విషం నింపుతున్నారని, ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.
- మదర్సాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఢిల్లీలో ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడి నేపథ్యంలో గత కొద్ది రోజులుగా దేశంలో మదర్సాలపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. మిగతా 2లో

## అంతర్జాతీయ గుర్తింపు వచ్చేలా లగచర్లను అభివృద్ధి చేస్తాం

మూడేళ్లలో నారాయణపేట్ -కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి

ఆర్థిక స్వాతంత్ర్యానికి పెద్దపీట వేశాం.. ఆడబిడ్డలు అండగా ఉండాలి

మూడు నాలుగు రోజుల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చే చాన్స్

కొడంగల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌కు భూమిపూజ... రూ.103 కోట్ల పనులకు శంకుస్థాపన

ఆడబిడ్డ పెత్తనం ఉన్న ఇల్లు గొప్పగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీటవేస్తున్నామన్నారు. సీఎం రేవంత్ తన సొంత నియోజకర్గం కొడంగల్ లో పర్యటించారు.

విద్యతోనే పేదల ఇంట్లో వెలుగులు నిండుతాయన్నారు.

అందుకే మీ బిడ్డలను ఉన్నత చదువులు చదివించడమే సీఎంగా తన ముందున్న టార్గెట్ అన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండూ కీలకమని సీఎం తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికి సన్నబియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రానన్నాయని రెండు, మూడు రోజుల్లో దానికి సంబంధించి నోటిఫికేషన్ వస్తుందన్నారు.

**విద్యతోనే పేదల ఇంట్లో వెలుగులు:సీఎం రేవంత్**

**మంచి వ్యక్తులను సర్పంచులుగా ఎన్నుకోండి**

**ఇప్పుడు రైతులే ముందుకొచ్చి 3000-4000 ఎకరాలు ఇస్తున్నారు**

**రూ.5000 కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మాణం**

**ఉస్మానియా క్యాంప్‌సలో లేని విభాగాలకూ ఇక్కడ చోటు**



తాము భూ నిర్వాసితులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని, దాంతో, లగచర్ల, హకీంపేట, పోలేపల్లిల్లో 3000-4000 ఎకరాల భూములను రైతులు ముందుకొచ్చి ఇస్తున్నారని తెలిపారు.

ఆడబిడ్డ పెత్తనం ఉన్న ఇల్లు గొప్పగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీటవేస్తున్నామన్నారు. సీఎం రేవంత్ తన సొంత నియోజకర్గం కొడంగల్ లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. విద్యతోనే పేదల ఇంట్లో వెలుగులు నిండుతాయన్నారు. అందుకే మీ బిడ్డలను ఉన్నత చదువులు చదివించడమే సీఎంగా తన ముందున్న టార్గెట్ అన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండూ కీలకమని సీఎం తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగతా 2లో

## మహిళలకు రూ.60 వేలు ఇచ్చి సారె పెట్టాల్సిందే

ఓట్ల కోసమే సంక్షేమ పథకాలా..?

నీకు మహిళలు ఎందుకు ఓటెయ్యాలి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతి బతుకమ్మ పండుగకు18 ఏండ్లు నిండిన కోటి 30 వేల మహిళలకు చీరలు అందించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో ఉన్న సుమారు 40 లక్షల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారని విమర్శించారు.



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతి బతుకమ్మ పండుగకు18 ఏండ్లు నిండిన కోటి 30 వేల మహిళలకు చీరలు అందించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో ఉన్న సుమారు 40 లక్షల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారని విమర్శించారు. కలెక్టరేట్‌లో మిగతా 2లో

## 'అయోధ్యలో రామరాజ్యపు జెండా ఎగిరింది'



- శ్రీరామ జన్మభూమి మందిరంలో జరిగిన చారిత్రక 'ధ్వజారోహణం' ప్రధాని మోదీ, సీఎం యోగీ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా అత్యంత పవిత్రమైన అభిజిత్ ముహూర్తంలో పూర్తయింది.
- ఈ రోజు తమకు 'సానుకూలత దినం గా అభివర్ణించారు.

శ్రీరామ జన్మభూమి మందిరంలో జరిగిన చారిత్రక 'ధ్వజారోహణం' మిగతా 2లో

## ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు రైతులకు చెల్లింపులు చేయాలి

**తేమ శాతం 17 దాటినా ధాన్యం కొనాలి**

జాప్యం జరిగితే అధికారులదే బాధ్యత అని వెల్లడి

పండుగ వాతావరణంలో ధాన్యం కొనుగోళ్లు

రాష్ట్రంలో 51 లక్షల టన్నుల సేకరణకు నిర్ణయం

ఇప్పటికే 14 లక్షల టన్నుల సేకరణ

ఆందోళన వద్దు.. 28 తర్వాతే వర్షాలు!

రైతులకు మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా



ఏపీ రైతులకు మంత్రి నాదెండ్ల మనోహర్ గుడ్ న్యూస్ చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు రైతులకు చెల్లింపులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు మిగతా 2లో

## సంచలన ట్వీట్లు చేసే ముందు మీరు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి

**పవన్ కల్యాణ్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు**

గోబెల్స్ ప్రచారాన్ని మించిపోయారంటూ తీవ్ర విమర్శలు

తిరుమల లడ్డూ ప్రసాదంపై డ్రామాలు ఆపాలంటూ హితవు

పలు అంశాలపై పవన్ మౌనాన్ని ప్రశ్నించిన అంబటి



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే, ఆ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మిగతా 2లో

## ఆరోగ్యాంధ్ర కోసం.. అంతర్జాతీయ నిపుణుల కమిటీ



- సీఎం నేతృత్వంలో 10 మంది సభ్యులతో ఏర్పాటు
- 'స్వర్ణాంధ్ర మిషన్-2047' లక్ష్యంగా సూచనలు
- ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. మిగతా 2లో

## ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి వెళ్లాలి

గ్రామ, వార్డు సభల ఆమోదం లేకుండా ఏ పనులూ చేపట్టవద్దు

కేంద్ర ప్రభుత్వ పూర్వోదయ పథకంలో భాగంగా ఉద్యాన పంటల అభివృద్ధిపై అధికారులతో సీఎం చర్చించారు.

రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ తో చేయూతనిచ్చే అంశాలను పరిశీలించారు.

సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రజలకు మరింత మెరుగ్గా పౌరసేవలు అందించాలని అధికారులకు సీఎం ఆదేశం

వాతావరణ సమాచారం సహా 42 అంశాలతో 'అవేర్' యాప్ విడుదలకు నిర్ణయం

సుపరిపాలనపై ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిసెంబరులో ప్రత్యేక వర్క్‌షాప్

ప్రభుత్వ పథకాల అమలులో జవాబుదారీతనం అత్యంత కీలకమని వెల్లడి

**జిల్లాల పునర్ విభజనపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష**

**జీరో స్థాయికి తగ్గించాలి**



రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా అందించాలని, సుపరిపాలన ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

రాయలసీమలో వ్యవసాయ రంగ పరిస్థితిపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఏపీ సెక్రటేరియట్లో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులతో మిగతా 2లో

## పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు: అనిత



- టీడీపీ ఉంటేనే నాయకులకు గుర్తింపు ఉంటుందన్న అనిత
- అధికారం వచ్చిందని ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచన
- స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు కృషి చేయాలని పిలుపు

తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని, అధికారం చేతికి వచ్చిందన్న మిగతా 2లో

# మొక్కజొన్నలకు గిట్టుబాటు ధర కల్పించాలి

## ఏపీ రైతు సంఘం డిమాండ్



దువ్వూరు నవంబర్ 25 యువతరం న్యూస్: దువ్వూరు మండల కేంద్రంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి. సుబ్బారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... దువ్వూరు మండలంలో మొక్కజొన్న సాగు చేసిన రైతాంగం మొక్కజొన్న ను నూర్పిడి చేసుకుని అమ్మకానికి సిద్ధం చేసుకున్నప్పటికీ గిట్టుబాటు ధర లేదని పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావని వాపోయారు. ఒకపక్క తుఫాను భయంతో అయిన కాడికి అమ్ముకొనుటకు సిద్ధపడుతున్నారు. ఈ తరంలో ప్రభుత్వం ఆదుకునేందుకు రైతులకు గిట్టుబాటు అయ్యే ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి గింజలు తడవకుండా కప్పుకునేందుకు పట్టలు కూడా అందుబాటులో లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య,. జిల్లా సమితి సభ్యులు గోశెట్టి రామ్మూర్తి, రైతు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అమర్నాథ్



లింగాల నవంబర్ 25 యువతరం న్యూస్: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అమర్నాథ్ యాదవ్ అన్నారు. లింగాల మండలం గుణకనపల్లె గ్రామంలో మంగళవారం అధికారులు ఏర్పాటు చేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధునిక వ్యవసాయ పద్ధతులు ద్వారా రైతు అభివృద్ధి చెందాలన్నదే మీకోసం కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంపై అధికారులు సలహాలు సూచనలు అందజేస్తారన్నారు. భూసార పరీక్షలు, సేంద్రీయ ఎరువులు, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు శ్రీశాంత్ కుమార్



పులివెందుల నవంబర్ 25 యువతరం న్యూస్: కడప జిల్లాస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల నవంబర్ 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు పులివెందుల పట్టణం గవర్నమెంట్ సత్రం ఉన్నత పాఠశాల గ్రౌండ్లో జరిగిన 69వ రాష్ట్రస్థాయి అండర్ 14 సాఫ్ట్బాల్ పోటీలలో కడప బాలురు బాలికలు విజేతలుగా నిలిచారు. ఈ టోర్నమెంట్ లో జిల్లా జట్టు విజయానికి జిల్లా పరిషత్ ఉన్నత పార్నపల్లి లో ఎనిమిదవ తరగతి చదువుతున్న శ్రీశాంత్ కుమార్ కీలక భూమిక పోషించాడు. అలాగే టోర్నమెంట్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన శ్రీశాంత్ కుమారును 2026 వ సంవత్సరం జనవరి మాసం 17వ తేదీ నుండి 20వ తారీకు వరకు న్యూఢిల్లీలో జరగబోవు జాతీయస్థాయి సాఫ్ట్బాల్ కు అండర్ 14 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరఫున శ్రీశాంత్ కుమార్ ఆడనున్నాడని పార్నపల్లి ఉన్నత పాఠశాల పిడి విక్టర్ తెలిపారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్జున్ రెడ్డి మరియు ఉపాధ్యాయ సిబ్బంది శ్రీశాంత్ కుమార్ ను మరియు పీడీ విక్టర్ ను అభినందించారు.

# ఫైలేరియా నిర్మూలన లక్ష్యంతో ఇంటింటా సర్వే

## జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్



లింగాల నవంబర్ 25 యువతరం న్యూస్: లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తేర్నంపల్లె లో సోమవారం రాత్రి ఇంటింటా ఫైలేరియా సర్వే నిర్వహించడమైనది. ఈ సర్వే ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రక్త నమూనాలు సేకరించడమైనది. ఈ కార్యక్రమములో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ.... ఫైలేరియా అనేది క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాది సోకుతుంది. ఫైలేరియా ఉన్న వ్యక్తిని దోమ కుడుతుంది. ఆ వ్యక్తి రక్తంలో ఉన్న మైక్రోఫైలేరియా దోమ శరీరంలోకి వెళ్తాయి. దోమలో అవి అభివృద్ధి చెందుతాయి. తర్వాత ఆ దోమ ఇంకో ఆరోగ్యవంతమైన వ్యక్తిని కుడితే, ఆ లార్వాలు కొత్త వ్యక్తి రక్త నాళాల్లోకి వెళ్ళి లింఫ్ నాళాల్లో పెరిగి పెద్ద పురుగులుగా మారతాయి. దీని వలన క్రమంగా లింఫ్ బ్లాకేజీ ఏర్పడి వాపులు వస్తాయి. ఎక్కువగా దోమలు పెరిగేప్రదేశాలు. కాలువలు,డ్రైనేజీ,నిల్వ నీరు,చెత్త గుట్టలు,మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు పెరుగుతాయని డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ....పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, దోమలు వృద్ధి చెందకుండా నీటి డ్రమ్ములపైన, తొట్లపైన మూతలు ఉంచాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కాలువలు, చెత్త గుంతలను శుభ్రం చేస్తూ ఉండాలి,రాత్రి తప్పనిసరిగా దోమతెరలు వాడాలి, ఫైలేరియా లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలి అని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో పి.హెచ్.ఎన్. కుసుమకుమారి, సూపర్ వైజర్ ఆసియా బేగం, సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఆరోగ్య కార్యకర్తలు ఆదిలక్ష్మి, దీవెనమ్మ,అనురాధ, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఆశా కార్యకర్త భవానీ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో 50 మంది ఎంపిక



కోడుమూరు నవంబర్ 25 యువతరం న్యూస్: కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నాడు ఏపీ ఎస్ఎస్డిసి మరియు ప్రిన్సిపాల్ ఎం. షేక్ షావాలి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళా కు మొత్తం 132 మంది నిరుద్యోగులు పాల్గొనగ అందులో 50 మంది వివిధ కంపెనీలకు సంబందిత ఉద్యోగాలకు సెలెక్ట్ కావడం జరిగినట్టు ప్రిన్సిపాల్ ఎం. షేక్షావలి మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి సాయి తేజ, జిల్లా స్కిల్ కోఆర్డినేటర్ వై. వీరేష్, కోడుమూరు మండల స్కిల్ కోఆర్డినేటర్ సి.బి. హరిబాబు ,నిరుద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు నిర్వీర్యం చేస్తున్న లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి

## ఈనెల 26న జరిగే ఆందోళనకు సీపీఎం మద్దతు

## సిపిఎం పట్టణ కార్యదర్శి గోపాల్ దాస్ ఏసుదాస్



జమ్మలమడుగు నవంబర్ 25 యువతరం న్యూస్: కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను ఏకపక్షంగా ప్రకటించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నదని, తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది. కార్మిక చట్టాలు నిర్వీర్యమయ్యే లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26 న జరిగే ఆందోళనకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలిపారు. మంగళవారం ఎన్ జివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి గోపాల్ దాస్ ఏసుదాస్ మాట్లాడుతూ.. లేబర్ కోడ్ల వల్ల కార్మిక సంఘాలు సుదీర్ఘ పోరాటాల ద్వారా ఎంతగానో కష్టపడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు నిర్వీర్యమవుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు ఇప్పటివరకు కొంతమేరకు కార్మికుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ వచ్చాయని ఆయన తెలిపారు. అనేక పరిమితులు వున్నప్పటికీ, వేతనాలు, పనిగంటలు, సామాజిక భద్రత, పారిశ్రామిక భద్రత, తనిఖీ, సమిష్టి బేరసారాలు వంటి హక్కులు కొంతవరకు అమల్లో వుండేవని ఆయన పేర్కొన్నారు. చట్టాలను కార్మికులకు మరింత అనుకూలంగా మార్చడానికి బదులుగా, కార్మికుల హక్కులను నీరుగార్చే కొత్త లేబర్ కోడ్లు అమలు చేయడం దురదృష్టకరమ న్నారు. కార్మికుల హక్కులు దీర్ఘకాలం నుండి వున్నాయని, అవన్నీ వారు పోరాడి సాధించుకున్నవేనని పేర్కొన్నారు. కార్మికులతో చర్చలు, సంప్రదింపులు జరపకుండా కోడ్లను అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అందులో భాగంగా ఈనెల 26వ తేదీన జిల్లా వ్యాప్తంగా జరిగే పోరాటంలో సిపిఎం ప్రత్యక్షంగా పాల్గొంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శేఖర్,రమణ లు పాల్గొన్నారు.

# రైతన్నా మీకోసం కార్యక్రమం ను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

## రైతన్నా మీకోసం కార్యక్రమంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం





ముద్దనూరు నవంబర్ 25 యువతరం న్యూస్: ముద్దనూరు మండలంలోని కె తిమ్మాపురం,రాజు గురువాయపల్లె, పెనికలపాడు ,గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి రైతులకు వివరించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు ప్రతి రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాల గురించి రైతులకు వివరించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కొరకే ప్రతి రైతుఇంటికి వెళ్లి రైతన్నా మీకోసం కార్యక్రమం జరుపుతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆధునిక పద్దతులను అనుసరించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి తద్వారా అధిక ఆదాయం పొందేలా తీర్చి దిద్దడం కొరకే రైతన్నా మీకోసం కార్యక్రమం ను క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ద్వారా లబ్ధిపొందిన వివరాలను తెలుసుకుని తదుపరి ప్రభుత్వం ద్వారా అమలుచేసే పలు పథకాలను సిబ్బంది రైతులకు వివరించి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే పెనికలపాడు గ్రామంలో రైతులతో ముచ్చటించి పథకాల గురించి వివరించి వారితో చర్చించినట్లు తెలిపారు. కష్ట కాలంలో ,విపత్కర పరిస్థితుల్లో, అన్నదాతలకు అండగా నిలబడి కష్ట సుఖాలను పాలు పంచుకోవడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మాధవి,శశి రేఖ ,సందీప్,నాగమణి,దేవి,శివ ప్రసాద్,యాసిన్, షేక్షావల్లి,పకృతి వ్యవసాయ సిబ్బంది,రామ సుధ,గ్రామ నౌకర్ మాధవి మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికోసం జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి







## కడప ఉక్కు పరిశ్రమ, ప్రయివేట్ మెడికల్ విద్యకు వ్యతిరేకం గా, కడప బెంగళూరు రైల్వే లైన్ కోసం సమావేశం

ఈ నెల 30 న కడప ప్రెస్ క్లబ్ లో సీమ అభివృద్ధి కోసం జరిగే సమావేశనికి నగరంలో సిపిఐ బిఎస్పీ , సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీలను వివిధ ప్రజా సంఘాల నాయకులకు ఆర్ఎస్ఎఫ్ ఆహ్వానం

కడప ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: ఈ ప్రాంతం అభివృద్ధి కోసం జరిగే రౌండ్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ కోరారు. మంగళవారం కడప నగరంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప, సిపిఐ (ఎం ఎల్ )లి బరేషన్పార్టీ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య ప్రజాసంఘాల నాయకులు కారు ఆంజనేయులు, జేవి.రమణ, సి ఆర్ వి ప్రసాద్, దేవర శ్రీ కృష్ణ తదితరులను కలిసి రాయలసీమ లో దశబ్దాలు గడుస్తున్నా నిర్మానికి నోచుకోని ప్రాజెక్టల పూర్తి కోసం ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. కడప లో ఉక్కు పరిశ్రమ పూర్తతే ఈ జిల్లా లో చదువుకున్న యువతకు ఉద్యోగా, ఉపాధి అవకాశలు వస్తాయని అదేవిధంగా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిదంగా ప్రభుత్వం తెచ్చిన పిపిపి విధానం వలన పేద మధ్య తరగతి విద్యార్థలకు వైద్య విద్య ఖరీదైనది గా మారుతుందని, కోట్ల రూపాయలు మెడికల్ సీట్లకు ఖర్చు పెట్టె వారికి మాత్రమే ఇక్కడ చదువుకోవడానికి సాధ్యం అన్నారు. అదేవిధంగా వైద్యం కూడా పేద ప్రజలకు అందని ద్రాక్షల మారుతుందన్నారు. కడప బెంగళూరు రైల్వే లైన్ పెండ్లిమర్రి వరకు నిర్మాణం చేసి ఆపేశారని, మొన్నటి వరకు పెండ్లిమర్రి వరకు నంద్యాలా డెమో రైలు నడుస్తున్నాడని కానీ ప్రభుత్వల నిర్లక్ష్యం వలన మధ్యలేనే ఆగిపోయిందని, తక్షణమే రైల్వే లైన్ నిర్మాణం కోసం ఉద్యామించాల్సిన అవసరం ఉందని, రైల్వే లైన్ పూర్తతే కడప జిల్లా అభివృద్ధి మరో మైలు రాయి చేరుకుంటుందాన్నారు... ఈ ప్రాంతం అభివృద్ధి కాంక్షించే ప్రతి ఒక్కరు వచ్చి మీ ఆలోచనలు పంచుకోవడమే కాకుండా భవిష్యత్ లో మన ప్రాంతం అభివృద్ధికి ఎలాంటి పోరాటాలు చేస్తే సాధించుకోగలమో, దీని కోసం మీరు ముందలను అందరిని ఆహ్వానించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం లో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివ కేశవ పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను సందర్శించిన జడ్పీ సీఈవో



కోడుమూరు నవంబర్ 25 యువతరం న్యూస్: కోడుమూరు మండలం గోరంట్ల గ్రామపంచాయతీకి మంగళవారం నాడు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నాసర రెడ్డి పారిశుద్ధ నిర్వహణ కార్యక్రమాలను పర్యవేక్షణ చేశారు. గోరంట్ల గ్రామపంచాయతీ నందు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను సందర్శించి సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి వారికి హెచ్చరికలు జారీ చేస్తూ ఆ గ్రామపంచాయతీలో రాబోయే 15 రోజులలో ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పర్సంటేజీ ఇంప్రూవ్ చేసుకోవాలని ప్రస్తుతం ఉన్నటువంటి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను ఫంక్షన్లోకి తీసుకురావాలని అక్కడ పనిచేయుచున్నటువంటి హరిత రాయబారులకు పెండింగ్ ఉన్నటువంటి జీతాలను వెంటనే చెల్లింపులు చేయవలెనని ఆదేశాలు ఇచ్చారు. ఆ గ్రామంలో సిఆర్పి గా ఎన్నికైనటువంటి శ్రీమతి సరస్వతి గారితో జిల్లా పరిషత్ సీఈఓ గారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కూడా వెళ్లి చెత్త సేకరణ విషయంలో తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా హరిత రాయబారులకు ఇచ్చే లాగున ప్రతి ఇంటిలో ఉన్నటువంటి యజమానులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిఆర్పి నే తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడంఅయినది. అదేవిధంగా గోరంట్ల గ్రామపంచాయతీలో ""రైతన్న మీకోసం ""అనేటువంటి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని రైతులతో ""రైతన్న మీకోసం ""కార్యక్రమము యొక్క ఉద్దేశాన్ని వివరించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏసీ. రాముడు గోరంట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి కే .సుంకన్న, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, అదేవిధంగా ఆర్టికల్చర్ అసిస్టెంట్స్, ఎంపీఈఓ, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సీఈవో ఆదేశాలను తూచాతప్పకుండా సంబంధిత అధికారులు పాటించాలని సీఈఓ నాసర రెడ్డి అన్నారు.

# డిసెంబర్ 7న జర్నలిస్టుల వన సమారాధన

## మధురవాడ జాతరలో ఘనంగా నిర్వహణ

## సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల పంపిణీతో సందడి

## ఉత్తరాంధ్ర ప్రతినిధి



నవంబర్ 25 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బ్రాడ్కాస్ట్ అసోసియేషన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న జర్నలిస్టుల వన సమారాధన కార్యక్రమాన్ని విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షుడు పి. నారాయణ తెలిపారు. మంగళవారం అక్కయ్యపాలెం జంక్షన్లోని ఒక ప్రైవేటు హొటల్లో నిర్వహించిన యూనియన్ల కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొనే విధంగా కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మధురవాడ జాతరలో ఉదయం 9 గంటలకు అల్పాహారంతో కార్యక్రమం ప్రారంభమవుతుందని, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథి ప్రసంగాలు, మహిళలకు చీరల పంపిణీ, పిల్లలకు ప్రత్యేక బహుమతుల పంపిణీ వంటి వినోదాత్మక మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం విందు భోజనం కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రత్యేక బస్సు సదుపాయం కల్పించామని, జర్నలిస్టులు కుటుంబ సభ్యులతో సహా పెద్ద ఎత్తున పాల్గొని వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూనే, ఉగాది, దసరా, దీపావళి వంటి పండుగలను కూడా యూనియన్లు నిర్వహిస్తూ వస్తున్నామని నేతలు తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ. సాంబశివరావు, బ్రాడ్కాస్ట్ అధ్యక్షుడు ఇ. ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్, అలాగే యూనియన్ ప్రతినిధులు ప్రసాద్, కిషోర్, కామన్న, కె.వి. శర్మ, కృష్ణమూర్తి నాయుడు, పక్కి వేణుగోపాల్, పిల్లా నగేష్ బాబు, రాజశేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువతరం న్యూస్ The Voice of youth

బుధవారం-26-11-2025

# 2003 బ్యాచ్ మెట్స్ నుండి మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1,50,000/- ఆర్థిక సహాయం

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ చేతుల మీదుగా అందజేత**



ఉత్తరాంధ్ర ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: అనకాపల్లి జిల్లా కృష్ణ దేవిపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ కిల్లో దీనబంధు కిడ్నీ సంబంధిత వ్యాధితో గత నెలలో మరణించారు. వారి కుటుంబాన్ని ఆదుకునే లక్ష్యంతో అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల 2003 బ్యాచ్ మెట్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ.1,50,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ చేతుల మీదుగా, దివంగత హెడ్ కానిస్టేబుల్ భార్య కిల్లో రాధ, కుమారుడు నిఖిలేష్ విజయ్ (8 సంవత్సరాలు) కు సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2003 బ్యాచ్ మెట్స్ నాగరాజు, మహేష్, కాంతి కిరణ్, సత్యనారాయణ, రమణ, వరాహ బాబు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ**

"విధి నిర్వహణలో పనిచేసిన సహచరుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన 2003 బ్యాచ్ మెట్స్ అందరికీ అభినందనలు. ఇటువంటి సేవాభావం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శం. కష్టకాలంలో ఒకరి కోసం అందరూ అండగా నిలవాలి" అని పేర్కొన్నారు.

# దక్షిణలో "వాసుపల్లి" సేవలకు ప్రజల్లో తగ్గని బ్రాండ్ ఇమేజ్

**గురజాపు రవి ఆధ్వర్యంలో వైసీపీలో యువత చేరికలు**

ఉత్తరాంధ్ర ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: అధికారంలో ఉన్న లేకపోయినా వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలు ప్రజల్లో ఆయనకున్న బ్రాండ్ ఇమేజ్ తగ్గదని 38వ వార్డు అధ్యక్షుడు గురజాపు రవి అన్నారు ఆసీలమెట్ట కార్యాలయంలో మంగళవారం 38వ వార్డు నుండి పలువురు యువకులు గురజాపు రవి, చాపల నూకరాజు (బుడ్డి) ఆధ్వర్యంలో వైయస్సార్సీపీలో చేరారు. వారినీ పార్టీలోకి ఆహ్వానిస్తూ వాసుపల్లి గణేష్ కుమార్ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మంచి ప్రభుత్వానికి ప్రజల తోడు ఎప్పుడూ ఉంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమం అభివృద్ధి పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ రెట్టింపు పథకాలు నవరత్నాలు పేరుతో ఆశ ఎరవేసిన కూటమి ప్రభుత్వంను గెలిపించుకొని ఇప్పుడు ప్రజలు మోసపోయి బాధపడుతున్నారన్నారు చేసిన పొరపాటును సరిదిద్దుకునేందుకు యువత, ప్రజలు వారి ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యల కానీ అభివృద్ధి కానీ పట్టించుకునే నాయకుడే లేరన్నారు. సర్వ మతాలకు పాత పట్టణం నిలయమని, అందరూ కలిసిమెలిసి ఉండే ఈ నియోజకవర్గంలో మత్స్యకారులు, ముస్లిం సోదరులు, క్రైస్తవులు అత్యధికంగా ఉన్నారన్నారు. వారికోసం ఎప్పుడు అండగా ఉంటానని వాసుపల్లి తెలిపారు. గురజాపు రవి మాట్లాడుతూ వాసుపల్లి నాయకత్వాన్ని దూరం చేసుకున్నా ప్రజలు మళ్లీ ఆయనను కోరుకుంటున్నారని తెలిపారు. దక్షణ నియోజకవర్గంలో వాసుపల్లి సేవలు అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భార్య మరణంతో ప్రేరణ పర్యావరణ, రాజ్యాంగ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేస్తున్న బొలిశెట్టి సత్యనారాయణ






ఉత్తరాంధ్ర ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: జలబిరాదరి నేషనల్ కన్వీనర్, జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ, పర్యావరణ కార్యకర్త బొలిశెట్టి సత్యనారాయణ భార్య నాగమణి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో, ఆయన తన జీవితాన్ని పర్యావరణ పరిరక్షణ, మానవ హక్కుల రక్షణ, భారత రాజ్యాంగ పరిరక్షణకు పూర్తిగా అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు.

**ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ:**

"నా భార్య నాగమణి మరణం, రాబోయే తరాల భవిష్యత్తు కోసం మరింత కృషి చేయాలనే నా సంకల్పాన్ని బలపరిచింది. ప్రపంచం పర్యావరణ పరిరక్షణ అత్యవసరతను గుర్తిస్తున్నప్పటికీ, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పనిచేస్తున్న కాలుష్య నియంత్రణ వ్యవస్థలు తమ బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి కూడా కార్యక్రమాలు నిర్వహించడాన్ని మించి ప్రభావవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది," అని అన్నారు. అంతేకాకుండా, పర్యావరణ పునరుద్ధరణ ప్రభుత్వాల చర్యలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రతి గ్రామం, పంచాయతీ, వార్డు, స్థానిక సంస్థల స్థాయిలో ప్రజలు రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా స్వచ్ఛంద భాగస్వామ్యంతో ముందుకు రావాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. వాటర్‌మ్యాన్ డాక్టర్ రాజేంద్ర సింగ్, పీపుల్స్ జడ్జ్ జస్టిస్ గోపాల గౌడ, ఎం వి ఆర్ శాస్త్రి, ఈ.ఏ.ఎస్. శర్మ తదితరుల మార్గదర్శకత్వం తనకు ప్రేరణగా నిలిచిందని, తాను ఇకపై మూడు ప్రధాన లక్ష్యాలపైపర్యావరణ పరిరక్షణ, మానవ హక్కుల రక్షణ, భారత రాజ్యాంగ సంరక్షణ ప్రత్యేక దృష్టితో పనిచేయనున్నట్లు పత్రికా సమావేశంలో ప్రకటించారు. అలాగే, పర్యావరణ పరిరక్షణ, అవినీతి నిర్మూలన, ప్రకృతిని పూజించే సనాతన ధర్మ మూల్యాలను నిలబెట్టేందుకు ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషికి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

**వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్ర సింగ్ మాట్లాడుతూ:**

నాగమణికి నివాళులర్పించేందుకు నేను ప్రత్యేకంగా కోల్‌కతా నుండి వచ్చాను. ఆమె భారతదేశంలోనే కాకుండా అమెరికా, స్వీడన్, దుబాయ్ వంటి దేశాలలో కూడా పర్యావరణ కార్యక్రమాల్లో సత్యనారాయణకి తోడుగా నిలిచారు. కాలుష్యం కారణంగా ఆరోగ్య సమస్యలు విషమించి ఆమె మరణించడం ఎంతో బాధాకరం. కాలుష్య నిర్మూలన, మానవ హక్కుల రక్షణ, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయం," అని అన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాలుష్యంపై ఘాటుగా స్పందిస్తూ, ప్రజల రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

**జస్టిస్ గోపాల గౌడ మాట్లాడుతూ:**

"భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఎ ప్రకారం పర్యావరణం, అడవులు, వన్యప్రాణుల రక్షణ రాష్ట్రం యొక్క కర్తవ్యము. కానీ ప్రభుత్వాలు, అధికారులు, కాలుష్య నియంత్రణ బోర్డులు తమ బాధ్యతలను నిర్వర్తించకపోవడంతో పర్యావరణ పరిరక్షణ బాధ్యత ఇప్పుడు పౌరులపై, ముఖ్యంగా యువతపై పడింది. ఆంధ్రప్రదేశ్ యువత ముందుకు రావాలి," అని అన్నారు. ఈ మహత్తర యజ్ఞంలో సత్యనారాయణ కి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.14.6 కోట్లతో విశ్రామ్ సదన్' త్వరలో నిర్మాణం ప్రారంభానికి సన్నాహాలు








కర్నూలు వైద్యం నవంబర్ 25 యువతరం న్యూస్: ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ %ఇ% సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ పవర్ గ్రిడ్ సిఎస్ఆర్ నిధులతో ఎన్బీసీసీ ఆధ్వర్యంలో 150 పడకల విశ్రాంతి సదన్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో రోగుల అటెండెంట్ల కోసం నిర్మించబోయే 'విశ్రాంతి సదన్' పనులపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రూ.14.6 కోట్ల వ్యయంతో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సిఎస్ఆర్ నిధుల సహకారంతో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సమీపంలో ఎన్ బి సి సి (నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న ఈ ఆధునిక 'విశ్రాంతి సదన్' మాస్టర్ ప్లాన్ నమూనా, డిజైన్‌లను పవర్ గ్రిడ్ అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు.

**ప్రాజెక్ట్ ప్రధాన విశేషాలు:**

జి3 అంతస్తుల ఆధునిక వసతి భవనం %-% ఆర్కిటెక్ట్స్ రూపకల్పన మొత్తం 150 పడకల సామర్థ్యం %-% సింగిల్ రూములు, ట్విన్ రూములు, డార్మిటరీలు, మహిళా వసతి గదులు దూర ప్రాంతాల నుండి వచ్చే రోగుల బంధువులకు సురక్షితమైన మరియు పరిశుభ్రమైన వసతి, ప్రతి అంతస్తులో సౌకర్యవంతమైన గదుల విభజన, సదుపాయాలు ఉంటుంది అని అన్నారు. ఈ ప్రాజెక్టు 18 నెలలలో పూర్తవుతుందని అన్నారు. జిజిఎచ్ పరిసరాల్లో వసతి సమస్యను పరిష్కరించే ప్రధాన ప్రాజెక్టుగా ఈ విశ్రాంతి సదన్ నిలుస్తుందని, పవర్ గ్రిడ్ %జూ=% చొరవతో కర్నూలుకు మరో ప్రాధాన్యత గల వసతి సేవ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్, శ్రీనివాస్ మూర్తి, అబ్దుల్ రహీమ్ (డిప్యూటీ. జనరల్ మేనేజర్ ఇంజనీరింగ్, నేషనల్ బిల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ బిసిసి), బిల్డింగ్ ఆర్కిటెక్ట్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్యేక దత్తత మాస ఉత్సవాలలో భాగంగా బాల్య వివాహనిషేధ చట్టం పై అవగాహన కార్యక్రమం



కర్నూలు విద్య నవంబర్ 25 యువతరం న్యూస్: జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహనిషేధ చట్టం 2006 మరియు ప్రత్యేక దత్తత మాస ఉత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమము ను దైవందినే గ్రాములోని జిల్లా పరిషత్ హై.స్కూలు నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీసీపీయూ సామజిక కార్యకర్త నరసింహులు మాట్లాడుతూ బాల్య వివాహనిషేధ చట్టము ప్రకారము అమ్మాయికి 18 సం,, అబ్బాయిలకి 21 సం,,పూర్తి కావాలని తెలిపారు. కానీ చిన్న వయసులో వివాహం చేయడము వలన శరీరక, మానసిక సమస్యలతో పాటు పుట్టబోయే పిల్లలు తక్కువ బరువు, అంగవైకల్యం మరియు అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. చిన్న వయసులో వివాహం చేస్తే 1లక్ష రూ,జరిమానా,2 సం,,జైలు శిక్ష ఉంటుందనీ తెలియచేశారు. ఆనంతరం ఔట్రీచ్ వర్కర్ శ్వేతకీర్తి మాట్లాడుతూ ప్రతి ఏడాది నవంబర్ నెలలో ఈ దత్తత ప్రక్రియపై అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ దత్తత పక్రియ అనేది న్యాయబద్ధంగా స్వీకరించితేనే దానికి చట్టబద్ధంగా ఉంటుందని తెలియజేయడం జరిగినది. కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ గౌరమ్మ, స్కూల్ సిబంది, జి ఎం ఎస్ కె రాధమ్మ పాల్గొన్నారు.



# మేమంతా నీ వెంటే



కోడుమూరు నవంబర్ 25 యువతరం న్యూస్: కోడుమూరు మండలం ప్యాల కుర్తి గ్రామానికి చెందిన పెద్దలు మరియు యువకులు దాదాపు 200 మంది కోడుమూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కే డి సి సి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఇంటికి వెళ్లి అందరూ విష్ణువర్ధన్ రెడ్డి కి మద్దతుగా ఉంటామని ,గ్రామ అభివృద్ధికి విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సహకారంతో మా ప్యాల కుర్తి గ్రామం అభివృద్ధి చెందుతుందని, అందుకు మేమంతా సహకారంగా పనిచేస్తామని తెలియజేయడం జరిగింది. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి గారిని గజమాలతో సన్మానించి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్యాలకుర్తి టిడిపి నాయకులు చంద్రమౌళి, నామాల హనుమంతు, వెంకట్రామయ్య యాదవ్, షేక్షావలి , పలువురు యువత, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సాలికిమల్లవరం గ్రామంలో పోలీసుల పహారా



ఉత్తరాంధ్ర ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: గొలుగొండ మండలం సాలికిమల్లవరం గ్రామంలో నేడు జరగనున్న గ్రామదేవత గంగాలమ్మ ఆలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని రాజకీయ వర్గాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో ముందస్తు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తూ పహారా ఏర్పాటు చేశారు. సర్పంచ్ పెదిరెడ్ల నూకరత్నం ఆధ్వర్యంలో ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఈ వేడుక సందర్భంగా టిడిపి%-%వైఎస్ఆర్‌సీపీ నాయకుల మధ్య విభేదాలు తలెత్తే అవకాశాలను గుర్తించిన పోలీసులు, పరిస్థితి అదుపులో ఉండేందుకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో నర్సీపట్నం రూరల్ సి ఐ రేవతమ్మ, గొలుగొండ ఎస్ ఐ రామరావు, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు పర్యవేక్షణలో మంగళవారం పంచాయతీ కార్యాలయంలో రెండు వర్గాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం అవసరమైన సూచనలు చేశారు. బుధవారం జరగనున్న ఆలయ ప్రారంభోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# పాఠశాల ముఖద్వారాన్ని నిర్మించిన పూర్వపు విద్యార్థులు




ఓర్వకల్ నవంబర్ 25 యువతరం న్యూస్: ఓర్వకల్ మండల పరిధిలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000- 2001 సంవత్సరం చెందిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల రుణాన్ని కొంతమేర తీర్చుకోవాలని పాఠశాల ముఖద్వారాన్ని అందంగా నిర్మించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాల్లో నిలిపిన విద్యాలయానికి సరికొత్త సొ భగులు దిద్ది మురిసిపోయారు. పలువురికి ఆదర్శంగా నిలిచారు. వేల రూపాయలు ఖర్చు చేసి ఆర్చితోపాటు పాఠశాల పేరును అందంగా పెయింటింగ్ రూపంలో చేయించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత పూర్వ విద్యార్థులను అభినందించారు. నేటి విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నతంగా స్థిరపడ్డాక తాము చదివిన పాఠశాలను మరువకుండా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పాటు పాటు పూర్వ విద్యార్థులు మల్లికార్జునయ్య, మనోహర్ నాయుడు, స్వామి రెడ్డి, శ్రీనివాసులు, మధు శేఖర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పీఎం ఉజ్వల యోజన

**జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్**







కర్నూలు కలెక్టరేట్ నవంబర్ 25 యువతరం న్యూస్: జిల్లాలో అర్హత ఉన్న పేదలు ప్రతి ఒక్కరికీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద లబ్ధి చేకూర్చాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కమిటీకి సంబంధించిన సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి బీపీఎల్ కుటుంబం ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందే విధంగా చర్యలు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు. అర్హులైన వారు రేషన్ కార్డు, ఐడెంటి ప్రూఫ్ తీసుకొని సమీప గ్యాస్ ఏజెన్సీ కి వెళ్ళి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీపం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు మహిళా శక్తీకరణకు, ఆరోగ్యకర కుటుంబాలకు, ఇంటి వంటల్లో శుభ్రత%-%సురక్షకు ఎంతో ముఖ్యమన్నారు. సిలిండర్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లు చేయకుండా గ్యాస్ ఏజెన్సీ వారు చూసుకోవాలన్నారు. ప్రతి గ్యాస్ ఏజెన్సీ వారు ధర పట్టికను స్పష్టంగా ప్రదర్శించాలని డెలివరీ బాయ్స్ బిల్లు రసీదు ఇవ్వడం తప్పనిసరి అన్నారు. వినియోగదారులు ఎలాంటి అవకతవకలు గమనించినా వెంటనే డిస్ట్రిక్ట్ హెల్ప్‌లైన్ లేదా సివిల్ సప్లైస్ శాఖకు ఫిర్యాదు చేయాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అలాగే దీపం పథకం, గ్యాస్ సిలిండర్ డెలివరీ పై రాష్ట్ర వ్యాప్తంగా ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ వస్తున్నాయని, ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ లో కర్నూలు జిల్లా సంతృప్తి శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇంచార్జి సివిల్ సప్లైస్ అధికారి వెంకట రాముడు, గ్యాస్ ఏజెన్సీ లు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు పలు ఓపీ విభాగాలకు సర్ప్రైజ్ విజిట్





కర్నూలు వైద్యం నవంబర్ 25 యువతరం న్యూస్: ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ %ఇ% సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు విభాగాలను ఆకస్మికంగా పరిశీలించారు జనరల్ మెడిసిన్, ఆర్థో, జనరల్ సర్జరీ, ఇఎన్టీ, సైకియాట్రి, సూపర్ స్పెషాలిటీ, గైనిక్, పీడియాట్రిక్, తదితర ఓపి విభాగాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఓపి విభాగాలలో ఈ హాస్పిటల్ ఎంట్రీలు, ఓపి రికార్డులు, యూహెచ్ఐడీ నంబర్ నమోదు తప్పనిసరి అని వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లుగా తెలిపారు. ఈఎచ్ఆర్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ అన్ని ఓపీ విభాగాలలో ఇంప్లిమెంటేషన్ ఏ విధంగా జరుగుతుంది అని పరిశీలించారు. అనంతరం ఓపీ విభాగాలలో అందరూ తప్పకుండా పేషెంట్ కు సంబంధించిన అన్ని మాడ్యూల్ వివరాలు నమోదు అయ్యే విధంగా చూసుకోవాలి వైద్యులకు ఆదేశించారు. ఆర్థో విభాగంలో పేషంట్ కు సంబంధించిన రిజిస్టర్ సక్రమంగా మెయింటెన్ చేయాలని వైద్యులకు ఆదేశించారు. వైద్యులు సమయపాలన పాటించాలి, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్లు డా.లక్ష్మీబాయి, డా.నాగేశ్వరరావు, సిఎస్ఆర్ఎంఒ డా. పద్మజ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ, డాక్టర్ పద్మజ, ఆర్ఎంఒ డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. కిరణ్ కుమార్, ఏఆర్ఎంఒ స్, డాక్టర్ క్లింటన్, డాక్టర్ సునీల్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అహర్నిశలు విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



కర్నూలు కలెక్టరేట్ నవంబర్ 25 యువతరం న్యూస్: జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. రేయింపగలు అనకా విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ కోరారు. మంగళవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఈనెల 27న జరిగే జిల్లా ఉచిత వైద్య శిబిరం కరపత్రాలను సీనియర్ జర్నలిస్టు లు మనోహర్, మీసాల రామస్వామి, వలి ,రంగా ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రారంభించారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టు లు ఆకస్మిక మృతి ,అనారోగ్యానికి గురై సంఘటనలు ఉన్నాయని జర్నలిస్టులు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకునే జబ్బు తక్కువగా ఉన్న సమయంలోనే జబ్బు నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నవంబర్ 27వ తేదీన కర్నూలు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో రెవెన్యూ భవనం నందు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జర్నలిస్టు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు, ఆనంద్, రమేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పెట్టుకోండి ప్రాణాలను కాపాడుకోండి

## డోన్ పట్టణంలో హెల్మెట్ ర్యాలీ ప్రారంభించిన డోన్ డిఎస్పి శ్రీనివాసులు






డోన్ ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: డోన్ పట్టణంలోని మంగళవారం సాయంత్రం హెల్మెంట్ ర్యాలీని ప్రారంభించిన సందర్భంగా డోన్ డిఎస్పి మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ముఖ్యం గా ప్రాణం కాపాడుకోవడానికి హెల్మెట్ తప్పనిసరి అని తెలిపారు. హెల్మెట్ పెట్టుకోవడం వలన ప్రమాద సమయంలో తలకి గాయాలు కాకుండా కాపాడుతాయని, అందువలన ప్రాణాలు పోయే అవకాశం తగ్గుతుందని అన్నారు.అలాగే కార్లలో కూడా సీటు బెల్టు తప్పకుండా ధరించాలని అదేవిధంగా మద్యం సేవించి ఎటువంటి వాహనాలు నడపకూడదని ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే రూ:10,వేల రూపాయలు ఫైన్ లేక మూడు నెలల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఈ ర్యాలీలో డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, మరియు డోన్ రూరల్ సీఐ రాకేష్,పట్టణ ఎస్ఐలు శరత్ కుమార్ రెడ్డి,నరేంద్ర కుమార్, జగన్నాథ నాయక్, మరియు పట్టణ, గ్రామీణ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ధ్యేయం

## టిడిపి సీనియర్ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున



దేవనకొండ నవంబర్ 25 యువతరం న్యూస్: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి సీనియర్ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం చేపట్టినటువంటి రైతన్న మీకోసం కార్యక్రమన్ని టిడిపి సీనియర్ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో మంగళవారం కప్పట్రాళ్ల లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు పెద్దపీట వేస్తూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సాయం,డ్రిప్ ఇరిగేషన్, గోకులం షెడ్లు, హార్టికల్చర్ రైతులకు ప్యాక్ హౌస్ అంతేకాకుండా రైతుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం చూపేందుకు చంద్రబాబు నాయుడు నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వ తేదీ వరకు వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తూ ఏడు రోజులపాటు రైతు సేవ కేంద్రాన్ని యూనిట్గా తీసుకొని 24 నుంచి 29 వరకు రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రతి రైతు ఇంటికి వెళ్లే కార్యక్రమం చేపట్టుతున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగన్న గ్రామ రైతులు గంగన్న, గొర్ల సుంకన్న, రవికుమార్, రంగన్న, మద్దిలేటి, రాముడు, సుంకన్న , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జెండర్ సమస్యను రూపుమాపాలి

## సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో ఉమామహేశ్వరి





పాములపాడు నవంబర్ 25 యువతరం న్యూస్: నేటి సమాజంలో మహిళలపై చూపిస్తున్న జెండర్ సమస్యను మరియు చిన్నచూపుతనాన్ని అంతం చేయాలని ఏపీవో ఉమామహేశ్వరి అన్నారు అంతర్జాతీయ మహిళా వ్యతిరేక హింసా దినోత్సవం సందర్భంగా వెలుగు కార్యాలయంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు పురుషుల సమాన భావన కలిగి ఉండాలన్నారు మహిళలు విద్య ఉద్యోగం సామాజిక రాజకీయ అన్ని రంగాలలో ముందంజలో ఉన్నప్పటికీ కొన్ని చోట్ల జెండర్ సమస్యను ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అవనిలో మహిళలు ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతున్నప్పటికీ కొన్నిచోట్ల మహిళలపై దారుణాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు ఎస్సై సురేష్ బాబు మాట్లాడుతూ నేటి సమాజంలో పురుషాధిక్యత ఎక్కువగా ఉందని మహిళలు అక్షరాస్యత సాధిస్తే అది పూర్తిగా అంతమవుతుందన్నారు ముఖ్యంగా మహిళలపై వివక్షత చూపించరాదన్నారు మన దేశంలో మహిళలకు అండగా కఠిన చట్టాలు ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ డిప్యూటీ ఎంపీడీవో సులోచన, తాసిల్దార్ సుభద్రమ్మ, వెలుగు సీసీలు పల్లె గాంధీ, కృష్ణారెడ్డి, నాగన్న, వెంకటరాముడు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# కర్నూలు కేవిఆర్ డిగ్రీ కాలేజ్ ఆఫ్ క్లస్టర్ యూనివర్సిటీ నందు అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం






కర్నూలు విద్య నవంబర్ 25 యువతరం న్యూస్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారు మంగళవారం కర్నూలు నందలి కెవిఆర్ డిగ్రీ కాలేజీ ఆఫ్ క్లస్టర్ యూనివర్సిటీ నందు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవానికి ముఖ్య అతిథులుగా కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబెర్ రూఖయ్య బేగం హాజరయ్యారు. ఈ సదస్సులో జడ్జి మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అనేక సామాజిక, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని గృహహింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని వీటన్నిటిని అరికట్టే ప్రయత్నంలో ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం నవంబర్ 25న స్త్రీల హక్కుల పరిరక్షణ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం జరపాలని తీర్మానించిందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులు హింసపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వారు దానిని ఎలా ఎదుర్కోవాలో తెలియజేయడమే ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ మహిళలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. వారికి ఎవరికైనా న్యాయపరమైన సమస్యలు వస్తే 15100 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేస్తే వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబెర్ రూఖయ్య బేగం మాట్లడుతూ జాతీయ మహిళా కమిషన్ వారు మహిళల రక్షణ కోరకు ఏర్పాటు చేసిన ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 14490 కాల్ చేస్తే సంబంధిత డిపార్ట్మెంట్ వారు వారికి తగిన సహాయాన్ని అందిస్తారని తెలిపారు. సిఐ విజయలక్ష్మి మాట్టాడుతూ సైబర్ చట్టాలు మరియు క్రిమినల్ చట్టాల గురించి వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది సులోచన ఉచిత న్యాయ సేవలు, న్యాయ సేవ అధికార సంస్థ నుంచి ఎలా పొందాలో వివరించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. వి. వెంకట రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రంగారెడ్డి, మహిళా సాధికారకత సెల్ అధ్యాపకులు డాక్టర్ పద్మావతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి










## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో వినూత్నంగా అవగాహన కల్పిస్తున్న కర్నూలు పోలీసులు

కర్నూలు క్రైమ్ నవంబర్ 25 యువతరం న్యూస్: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడానికి వినూత్నంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సంధర్బంగా మంగళవారం కర్నూలు నాల్గవ పట్టణ పిఎస్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కర్నూలు నాలుగవ పట్టణ సిఐ విక్రమసింహా వినూత్నంగా ఆటో లో మైకు పెట్టించి , ఆటో కు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరాల వల్ల మోసపోయిన వారిలో ఎక్కువగా యువత ఉంటున్నారని, ఖచ్చితంగా యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటిపి వివరాలు తెలియని వ్యక్తులకు చెప్పకూడదన్నారు. వాట్సప్, ఫేస్బుక్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, వంటి సోషల్ మీడియా లలో ఆన్లైన్ పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఓటిపి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఫేక్ లోన్ యాప్స్ , డిజిటల్ అరెస్ట్ పలు రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసాలు చేస్తున్నారన్నారు. ఈ విధంగా ఎవరైనా సైబర్ నేరానికి పాల్పడుతున్నట్లు తెలిసినా, సైబర్ నేరం జరిగినా వెంటనే సైబర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబరక్రైమ్.గవర్నమెంట్.ఇన్ లో ఫిర్యాదు చేయాలని, ఈ తరహా మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని కర్నూలు పోలీసులు తెలియజేస్తున్నారు.




# టి యి రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్ 45వ పుట్టిన రోజు వేడుక







డోన్ ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీ యి కేసన్న గౌడ్ 45వ పుట్టినరోజు ను పురస్కరించుకొని ఆయన సోదరుడు డోన్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు టి యి రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులతో పుట్టినరోజు కేకును కట్ చేసి డోన్ ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు రోగులకు బ్రెడ్లు పళ్ళు పంపిణీ చేశారు.అనంతరం డోన్ పాత బస్టాండ్ నందు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టి యి రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ....మా సోదరుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీ యి కేశన్న గౌడ్ 45వ పుట్టినరోజు సందర్భంగా పలు రకాల సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన ఇలాంటి పుట్టినరోజు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా ఉండేలా చూడాలని భగవంతున్ని ప్రార్థించినట్లు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ వారి తనయుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ల ఆధ్వర్యంలో డోన్ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీలర్ రాము గౌడ్,డీలర్ సుదర్శన్ గౌడ్, డీలర్ వీరాంజి,ఇమామ్ భాష, భాష,చిన్న,మార్కెట్ తిమ్మప్ప,హరి,చిన్న రాయుడు,ధర్మారం సంజీవుడు,జలదుర్గం రమణగౌడ్,ఘన మద్దయ్య, సుమంత్,హుస్సేన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూటూరు గ్రామంలో జరిగిన రైతన్న- మీకోసం ఇంటింటి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య





పాములపాడు నవంబర్ 25 యువతరం న్యూస్: పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామంలో రైతు “వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల” ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా - మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి రైతన్నా-మీకోసం పాంప్లెట్ పేపర్ లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వంలో రైతులకు అండగా అమలుచేసిన పథకాల గురించి ప్రభుత్వ అధికారులు, నాయకులతో కలిసి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే-గిత్త.జయసూర్య మాట్లాడుతూ సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా: సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోకి తెచ్చాం అన్నారు. 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ చేశాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత బస్సు, దీపం-2, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 20 లక్షల ఉద్యోగాలు, మెగా డిఎస్సీ, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా జూటూరు గ్రామానికి చెందిన జి.చంద్రకళ కి 15860 /- రూపాయలు చెక్కును ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై- కే.సురేష్ బాబు, ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్, మండల కన్వీనర్- జి.రవీంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వరరావు, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు- కంభం.మోహన్ గౌడ్, మిట్టకందాల మాజీ సర్పంచ్ జి.హరి ప్రసాద్ యాదవ్, జూటూరు నాయకులు నాయిని.మధు, నాయిని.ఉపేంద్ర, యూనిట్ ఇంచార్జ్ రాము, రామకృష్ణ, పూసల కృష్ణ, మద్దిలేటి, రామస్వామి, అర్జున్ గౌడ్, పాములపాడు సొసైటీ చైర్మన్-రాయపాటి.గోవిందు, రుద్రవరం సురేష్, తెలుగు యువత మండల అధ్యక్షుడు-షేక్.కరీంబాష, లింగాల సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- లింగాల.నాగరాజు, శంకర్ గౌడ్, యేసేపు, అల్లిసాహెబ్, తుమ్మలూరు సర్పంచ్ వి.వరప్రసాద్, మేకల.రాజశేఖర్, నాగలక్ష్మి రెడ్డి, ఐటీడీపి రమేష్ నాయక్, ఇబ్రహీం, మనోహర్, ప్రేమరాజు,లింగాల స్వాములు, అగ్రికల్చర్ అధికారి ఎం.వి.మహేశ్వర్ రెడ్డి, ఈ ఓ పి ఓ ఆర్ డి- సులోచన, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ





యాడికి నవంబర్ 25 యువతరం న్యూస్: యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీ లో ఉన్న అగాపే ఆశ్రమంలో ఉమ్మడి వెంకట్రామిరెడ్డి, భార్య ప్రకాశమ్మ మనవరాలు ధన్వి 2వ పుట్టినరోజు శుభ సందర్భంగా ఆశ్రమంలోని నిరాశ్రయులందరికీ కూతురు కందురి కిరణ్మయి అల్లుడు కందూరి నిఖిలేశ్వర్ రెడ్డి కుటుంబము దుప్పట్లు పంపిణీ చేశారు. పుట్టినరోజుకు అందరూ కేక్ కట్ చేయడం, భోజనాల పెట్టడం ఇలా అందరూ చేస్తారు.అయితే ఇప్పుడు చలికాలం కాబట్టి వృద్ధులకు కప్పుకోవడానికి దుప్పట్లు చాలా అవసరమని భావించి కందురి ధన్వి పుట్టినరోజున అగాపే ఆశ్రమంలో ఉన్న వారందరికీ దుప్పట్లు ఇవ్వడం జరిగింది.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఎంతో సంతోషించి ధన్విని దీవించి వారికి అభినందనలు తెలిపారు.

# ఘనంగా అంబాభవాని వార్షికోత్సవం



పామిడి నవంబరు 25 యువతరం న్యూస్: పట్టణంలోని బీసీ కాలనీలో వెలసిన అంబాభవాని 24వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, లలిత సహస్ర నామావళి, కుంకుమ అర్చన గావించారు. మహిళా భక్తులు ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పం చిపెట్టాలరు. ఈ కార్యక్రమంలో అంబాభవాని సేవాదళ్ అధ్యక్షులు ముకుందరావు, భావసార క్షత్రియ సమాజ్ సభ్యులు, భవాని మాలదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డులు వెంటనే మంజూరు చేయండి



పామిడి నవంబరు 25 యువతరం న్యూస్: మండలంలోని హౌసింగ్ లబ్దిదారులకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్నాయక్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ తేజోత్స్నకు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. నూతన హౌసింగ్ లబ్ధిదారులకు జాబ్ కార్డు ఎంతో అవసమన్నారు. దీంతో జాబ్ కార్డు లేక లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు. లబ్ధిదారులకు త్వరలోనే జాబ్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తేజోత్స్న, ఏపీఓ ఆదినారాయణమ్మ తెలిపారు.

# ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



పామిడి నవంబరు 25 యువతరం న్యూస్: పట్టణంలోని పెన్నానది ఒడ్డున వెలసిన భోగేశ్వరస్వామి, లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆ ఆలయాల కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పామిడితో పాటు చుట్టుపక్కల మండలాలైన గార్లదిన్నె, పెద్దవడుగూరు, గుత్తి, శింగనమలకు చెందిన ఎంతోమంది ఈ ఆలయాల ప్రాంగణంలో శుభకార్యాలు జరుపు కుంటుంటారన్నారు. భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాలు, ఆలయాల గోపురాలు నిర్మాణం, ప్రహరీకి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెం ట్ బొల్లు శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, అర్చకులు రామేశ్వరశర్మ, నాగపురుషోత్తం, ఆలయ కమిటీ సభ్యులు వెంకటరమణ, రాము, టీడీపీ నాయకులు పీఆర్కే బాబు, శ్రీరాములు, ఓబులేసు, మల్లి, రాము తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మిరెడ్డి పల్లెలో రైతన్నా మీకోసం కార్యక్రమం ను పరిశీలించిన ఏ డి ఏ విజయమోహన్

## రైతన్నా మీకోసం కార్యక్రమంతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం



**వెల్దుర్తి నవంబర్ 25 యువతరం న్యూస్:** వెల్దుర్తి మండలంలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి రైతులకు వివరించినట్లు పత్తికొండ ఏ డి ఏ విజయమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లి సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు ప్రతి రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాల గురించి రైతులకు వివరించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కొరకే ప్రతి రైతుఇంటికి వెళ్లి రైతన్నా మీకోసం కార్యక్రమం జరుపుతున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో ఆధునిక పద్ధతులను అనుసరించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి తద్వారా అధిక ఆదాయం పొందేలా తీర్చి దిద్దడం కొరకే రైతన్నా మీకోసం కార్యక్రమం ను క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ద్వారా లబ్ధిపొందిన వివరాలను తెలుసుకుని తదుపరి ప్రభుత్వం ద్వారా అమలుచేసే పలు పథకాలను సిబ్బంది రైతులకు వివరించి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.ఇందులో భాగంగానే బొమ్మిరెడ్డి పల్లె గ్రామంలో రైతులతో ముచ్చటించి పథకాల గురించి వివరించి వారితో చర్చించినట్లు తెలిపారు.కష్ట కాలంలో ,విపత్కర పరిస్థితుల్లో, అన్నదాతలకు అండగా నిలబడి కష్ట సుఖాలను పాలు పంచుకోవడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మాధవి, మరియు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

## రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై చర్చించిన మంత్రి





కర్నూలు ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన విధంగా పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. దిల్లీలో కేంద్ర మంత్రిని.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కలిశారు. పారిశ్రామిక లాజిస్టిక్‌లను బలోపేతం చేయడానికి మరియు రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక పార్కుల పోటీతత్వాన్ని పెంచడానికి ఓర్వకల్ మరియు శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ పేర్కొన్నారు. అంతేకాకుండా కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు మరియు వ్యాపార వర్గాలకు రైలు సౌకర్యం ఉండటం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయనకు వివరించినట్లు తెలిపారు. దీనిపై కర్నూలు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయంపై కూడా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. వీటన్నింటినీ పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున




కర్నూలు టౌన్ నవంబర్ 25 యువతరం న్యూస్: రాష్ట్రంలో జరిగిన ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలనీ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నగర కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. కర్నూల్ నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మనువాద పాసిస్ట్ నిరంకుశ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట అడవులలోని అపార ఖనిజసంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు మావోయిస్టులను వారికి అండగా నిలిచిన ఆదివాసులను మట్టు పెడుతూ బూటకపు ఎన్కౌంటర్ల పేరిట రాజ్యమే వారిని హత్య చేస్తున్నదని పై నాయకులు తీవ్రంగా విమర్శించారు ఇటీవల జరిగిన ఎన్కౌంటర్ బూటకమని మావోయిస్టులను అరెస్టు చేసి నానా హింసల కు గురిచేసి వారిని మారేడుమిల్లి అడవుల్లో కాల్చి చంపారని కేంద్ర ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. తక్షణమే ఆపరేషన్ కగారును నిలిపివేయాలని బూటక పు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించి ఎన్కౌంటర్లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే అడవుల నుండి ఆదివాసీలను నిర్వాసితులు చేసే పనులను నిలిపివేయాలని మరియు పోలీసుల అదుపులో ఉన్నట్లు భావిస్తున్న మావోయిస్టు కేంద్ర నాయకులు తిప్పిరి తిరుపతిని వెంటనే కోర్టు ముందు హాజరు పరచాలని పై నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ నాయకులు శేషపాణి, బహుజన అభ్యుదయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు జేవి కృష్ణయ్య, నాయకులు అనీఫ్, భాస్కర్, జోలపురం రాజు, రమణ, తిరుపాల్, సురేష్ నాయక్, మౌలాబి, తిమ్మన్న, నారాయణ, మొదలైన వారు పాల్గొన్నారు.

# 2026 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణ





అనంతపురం ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026కు సంబంధించి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు 27వ తేదీలోపు ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించగా, ఈ విషయమై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్ట్ లో ఉన్న వారి జాబితా ప్రకారం 2025 ఓటర్ లిస్ట్ లో వారి వారసులతో మ్యాపింగ్ చేయమని, పెండింగ్ క్లయిమ్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లు వారి నియోజకవర్గాలలో బిఎల్ఓలు, సూపర్ వైజర్ లు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏఎస్ లు పాల్గొన్నారు.

# పంచాయతీలలో పారిశుద్ధ్యం మొక్కల పెంపకంపై,దృష్టి సారించండి



అమడగూరు నవంబర్ 25 యువతరం న్యూస్: అమడగూరు, మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామ పంచాయతీలలో మెరుగైన పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నివారణ, మొక్కల పెంపకంపైన దృష్టి సారించాలని ఎంపీడీఓ గద్దం మునెప్ప పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆర్జీస్ఏ కార్యాచరణ ప్రణాళిక 2025-26 ఎల్ఎస్ఈజి నుంచి థీమ్-5లో భాగంగా సవరించిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వినియోగించిన పొడి చెత్త,తడి చెత్తను సేకరించి దాని ద్వారా సేంద్రియ ఎరువును తయారు చేయడంపైన, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లను సేకరించి వాటిని రోడ్లకు వినియోగించడంపైన, ప్రతి గ్రామంలోనూ,ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటించడం తదితర అంశాలపైన వివరించారు.ఈ మూడు అంశాలపైన పంచాయతీలోని సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. టీఓటీఈ శిక్షణ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మొదటి రోజు ఉప మండల పరిషత్తు అభివృద్ధి అధికారి మునెప్ప, ఈ ఓ ఆర్ డి రాజశేఖర్, ఏవో,మల్లికార్జున్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డోన్ ఎమ్మెల్యే కోట్ల



డోన్ ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి డోన్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ప్యాపిలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి,కళాశాల ద్వారా స్థానిక విద్యార్థులకు లభించే ప్రయోజనాలు విద్యా సౌకర్యాల విస్తరణపై వివరాలు మంత్రి లోకేష్ కి తెలియజేశారు. అదే విధంగా డోన్ పట్టణానికి రింగ్ రోడ్డు నిర్మాణం అత్యవసరత ట్రాఫిక్ సమస్యల పరిష్కారం భవిష్యత్ పట్టణాభివృద్ధికి గురించి కూడా ప్రత్యేకంగా చర్చించారు.ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలన్నింటినీ మంత్రి నారా లోకేష్ శ్రద్ధగా విని ప్రభుత్వ స్థాయిలో వీటి పై తక్షణమే చర్యలు తీసుకునేందుకు పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# కోడుమూరు మండల అభివృద్ధికి నిధులు కేటాయించండి

## సిపిఎం



కోడుమూరు నవంబర్ 25 యువతరం న్యూస్: కోడుమూరు మండలంలోని అన్ని గ్రామాలకు గాజులదిన్నె ప్రాజెక్టు మరియు ఎల్ ఎల్ సి కెనాల్ ద్వారా సాగు త్రాగునీరు అందించాలని అలాగే కోడుమూరు మండల అభివృద్ధికై నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో జీపుజాత ప్రారంభించారు. ఈ జీపుజాత పాలకుర్తి గ్రామం తో మొదలుపెట్టి దాదాపు మండలం మొత్తం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ కర్నూలు పార్లమెంటు పరిధి రాష్ట్రంలోనే అత్యంత వెనుకబాటులో ఉందని, కర్నూలు జిల్లాను అభివృద్ధి చేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలని మరియు జిల్లాలోని రైతులకు పంటలకు సాగునీరు అందించాలని, కోడుమూరు మండలం కేంద్రంలో డిగ్రీ విద్యార్థుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, కోడుమూరు పట్టణంలో త్రాగునీటి సమస్య కోసం శాశ్వత పరిష్కారం చేయాలని అలాగే కోడుమూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను వేదికనుద్దేశించి జిల్లా నాయకుడు ప్రస్తావించాడు. ఇటువంటి 33 డిమాండ్స్ తో జీబు జాత ప్రజల ముందు ఉంచామని ఈ సమస్యల పరిష్కార సాధనకై డిసెంబరు ఒకటో తారీఖున కోడుమూరు మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని సిపిఎం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గఫూర్మియా, జిపి వీరన్న, కే .లక్ష్మన్న ,ప్యాలకుర్తి మద్దిలేటి ,కొత్తూరు శ్రీనివాసులు, మల్లికార్జున, గిడ్డయ్య తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మపేటలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



కర్నూలు ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: మెడికల్ కాలేజీల పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కర్నూలు నియోజకవర్గం 47వ వార్డు ధర్మపేట లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయ కర్త ఎస్ వి.మోహన్ రెడ్డి. ఎస్. వి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో మన విద్యార్థులకంటే తక్కువ ర్యాంక్ వచ్చిన వాళ్ళకి డాక్టర్ సీట్లు వస్తున్నాయి, వాళ్ళ కంటే మంచి ర్యాంక్ మన రాష్ట్ర విద్యార్థులకి వచ్చిన మన రాష్ట్ర విద్యార్థులకి డాక్టర్ సీటు రాకపోవడానికి కారణం కూటమి ప్రభుత్వం కాలేజీలని 2 సంవత్సరాలనుండి పూర్తి చేయకుండా కాలక్షేపం చేస్తుంది. అందుకే వైస్సార్సీపీ నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేస్తూ ప్రజలని చైతన్యం చేస్తుంది అని ప్రజలకి వివరిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సాగించారు. కార్యక్రమంలో పాల్గొన్న కర్నూలు నియోజకవర్గం నాయకులు, 47వ వార్డు నాయకులు, కార్యకర్తలులిపాల్గొన్నారు.

# వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషనర్ మెంబర్ రుబియా బేగం



కర్నూలు ప్రతినిధి నవంబర్ 25 యువతరం న్యూస్: మంగళవారం ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మెంబెర్ రుఖియా బేగం కర్నూలు ను సందర్శించారు. పర్యటనలో భాగంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించి, రికార్డు లను పరిశీలించి, స్టాఫ్ తో మాట్లాడారు. అలాగే మైక్యూర్ హాస్పిటల్ నందు రోగులను పలకరించి, మహిళా పోలీస్ స్టేషన్, జిల్లా ఎస్ పి లను కలసి జిల్లా సమస్యల పై చర్చించారు అలాగే పోక్సో కేసు లను గురించి విచారించారు. ఐసీడీస్ అర్బన్ ఆఫీస్ నందు సూపెర్వైసర్లు, సీడీపీఓ లతో పోషకహారం పై మాట్లాడారు. అలాగే కేవీర్ కళాశాల నండి విద్యార్థులతో హింస వ్యతిరేకత గురించి అవగాహనా కల్పించారు. కార్యక్రమం లో ఐసీడీస్ పి డి. పి. విజయ, ఈఓ రాజేశ్వరి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ మేరీ స్వర్ణలత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ జీవితం ఆయనకే అంకితం -తేజ సజ్జ



చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరియర్ మొదలుపెట్టి.. సమంత లీడ్ రోల్ పోషిస్తూ వచ్చిన 'ఓ బేబీ' చిత్రం ద్వారా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి, ఆ తర్వాత ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'జాంబిరెడ్డి' సినిమాతో హీరోగా మారారు. ఇక హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా ప్రేక్షకులను మెప్పించిన తేజ సజ్జా.. ఇప్పుడు సూపర్ యోధాగా మిరాయ్ చిత్రంతో సెప్టెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ నేపథ్యంలోనే పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటున్న తేజా సజ్జా తన జీవితం ఆయనకే అంకితం అంటూ పలు ఊహించని కామెంట్లు చేశారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.తేజ సజ్జా తన మిరాయ్ మూవీ ప్రమోషన్స్ లో మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీలోకి రావడానికి మెయిన్ కారణం చిరంజీవి గారే.. చిరంజీవి సార్ ఆరోజు నా ఫోటో చూజ్ చేసుకోకపోయి ఉంటే నేను ఇప్పుడు ఇండస్ట్రీలో ఉండేవాడిని కాదు.ఎందుకంటే 'చూడాలని ఉంది' సినిమా టైంలో చాలామంది చిన్న పిల్లల ఫోటోలు చిరంజీవి సార్ దగ్గరికి వచ్చాయి.. అందులో ఎవరినైనా ఒకరిని సెలెక్ట్ చేయమని సార్ కి చెప్పారు.కానీ ఆయన ఆరోజు నా ఫోటోనే సెలెక్ట్ చేశారు. ఒకవేళ ఆరోజు చిరంజీవి సార్ నా ఫోటో సెలెక్ట్ చేయకపోయి ఉంటే ఈ రోజు ఇండస్ట్రీలో నేను ఉండే వాడిని కాదు. ఒకరకంగా చెప్పాలి అంటే ఈ సినిమా జీవితం ఆయనకే అంకితం" అంటూ తేజా సజ్జా ఇన్ డైరెక్ట్ గా కామెంట్ చేశారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. "నా చిన్నతనంలో నేను ఎంతోమంది గొప్ప వ్యక్తుల మధ్య పెరిగాను. ముఖ్యంగా చిరంజీవి నన్ను సొంత కొడుకులాగే చూసుకున్నారు.అందుకే చిరంజీవి సార్ మీద నాకు చాలా గౌరవం.. ఇక చిన్నతనంలో చాలామంది హీరోలతో నటించాను. పెద్దయ్యాక కూడా హీరో అవుతాను.. సినిమాల్లోనే రాణిస్తాను అని చెబితే మా వాళ్ళు భయపడ్డారు. ఎందుకంటే బ్యాక్ గ్రౌండ్ లేదు కాబట్టి.. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అని మా వాళ్లకు భయం.కానీ పట్టుబట్టి ఇండస్ట్రీలోకి వచ్చాను.హనుమాన్ మూవీ హిట్ అయిన సమయంలో చిరంజీవి సార్ నాకు ఫోన్ చేసి దాదాపు 20 నిమిషాలు మాట్లాడి ఇండస్ట్రీలో ఎలా నిలదొక్కుకోవాలి.. ఎలాంటి సినిమాలు చూజ్ చేసుకోవాలి..ఫ్యూచర్లో ఎలా ఉండాలి అని ఎన్నో విషయాలు చెప్పారు. నేను చేసిన ఓ బేబీ సినిమా టైంలో నేను ఇండస్ట్రీలో అందరికీ తెలియడం కోసం సమంత నన్నే ప్రమోషన్స్ కి ఎక్కువగా వెళ్ళమన్నారు.సినిమాల్లోకి వచ్చిన కొత్తలో అందరిలాగే నేను కూడా ఇబ్బందులు పడ్డాను.. ఎంతోమంది మొహం మీద తిరస్కరించిన వాళ్ళు ఉన్నారు.అలా ఎన్నో అవమానాలు, ఛీదరింపులు, ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. ఎన్నో కష్టాలు పడ్డ తర్వాత నా మీద నాకు నమ్మకం కలిగింది.ఏదైనా సాధించగలను అని ఫిక్స్ అయ్యి ఇండస్ట్రీలోకి వచ్చాను.చాలామంది సినిమాల్లోకి వచ్చిన కొత్తలో నన్ను మోసం చేశారు. అందులో పెద్ద పెద్ద వాళ్లే ఉన్నారు. ఓ స్టార్ డైరెక్టర్ అయితే నన్ను ఆయన సినిమా కోసం తీసుకొని..ఏకంగా 15 రోజులు షూట్ చేశాక అందులో నుండి తీసేశారు. కానీ ఆ తర్వాతే నా ప్లేస్ లో వేరే హీరోని తీసుకుంటారని అర్థమైంది. ఇక ఆ హీరోకి సీన్స్ ఎలా ఉంటాయో చూపించడం కోసమే నాతో మాక్ షూట్ చేశారని చాలా లేటుగా అర్థమైంది అంటూ తనకి ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో జరిగిన చేదు అనుభవాలను కూడా పంచుకున్నారు తేజ సజ్జా.. అయితే ఆ డైరెక్టర్ ఎవరు అనేది మాత్రం బయట పెట్టలేదు.

# నేను ఎవరి కెరీర్‌ను నాశనం చేయలేదు: సల్మాన్ ఖాన్



సల్మాన్ ఖాన్ సినీపరిశ్రమను నియంత్రిస్తాడని, అతడు ఒక గూండా, రాబందు అని విమర్శించాడు దబాంగ్ దర్శకుడు అభినవ్ కశ్యప్. సల్మాన్ ఖాన్ సినీపరిశ్రమను నియంత్రిస్తాడని, అతడు ఒక గూండా, రాబందు అని విమర్శించాడు దబాంగ్ దర్శకుడు అభినవ్ కశ్యప్. అతడి తీవ్ర ఆరోపణలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. తాను దబాంగ్ 2 కి దర్శకత్వం వహించనని చెప్పినందుకు తనపై చాలా దుష్ప్రచారం సాగించారని సల్మాన్ పైనా, అతడి కుటుంబీకుల పైనా ఆరోపించారు అభినవ్. దబాంగ్ దర్శకుడి ఆరోపణల నేపథ్యంలో.. సల్మాన్ ఖాన్ ఇంత దుర్మార్గుడా? అంటూ సోషల్ మీడియాల్లో చర్చ నడిచింది. సల్మాన్ చాలామంది జీవితాలను కెరీర్ ని నిలబెట్టాడని చెబుతుంటారు. అతడు ఇప్పటికే చాలా మంది ఔత్సాహిక నటీనటులను వెండితెరకు పరిచయం చేసాడు. నటవారసులను కూడా ఇండస్ట్రీలో ప్రవేశ పెట్టాడు. వాళ్లలో కొందరు బాగానే అవకాశాలు అందుకుంటున్నారు. కానీ అభినవ్ కశ్యప్ తీవ్ర ఆరోపణలు ఆశ్చర్యం కలిగించాయి. ఇప్పుడు బిగ్ బాస్ షోలో పార్టిసిపెంట్ సల్మాన్ పై ఇదే తరహా కామెంట్ చేయడం షాకిస్తోంది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇటీవల బిగ్ బాస్ 19 వీకెండ్ కా వార్ కార్యక్రమంలో తనపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టారు. తాను ఎవరి కెరీర్‌ను నాశనం చేయలేదని, అయితే కొందరు తమ కెరీర్ ని నాశనం చేస్తున్నానని ఆరోపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆదివారం ఎపిసోడ్‌లో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన తన సోదరుడు షాబాజ్ బాదేశాకు మద్దతుగా షెహ్నాజ్ కనిపించింది. మీరు చాలా మంది కెరీర్‌లను నాశనం చేశారట కదా? అని షెహ్నాజ్ ఈ షోలో నేరుగా సల్మాన్ ని ప్రశ్నించింది. నేను ఎవరి కెరీర్‌ను చేయలేదు. కెరీర్‌లను తయారు చేసేది దేవుడు.. నేను కాదు. చాలా మంది కెరీర్‌లను నాశనం చేశానని నాపై ఆరోపణలొచ్చాయి. ముఖ్యంగా కెరీర్‌లు నాశనం అయిన వారు ఎవరూ నా చేతుల్లో లేరు. కానీ ఈ రోజుల్లో నాశనం కావడం సర్వసాధారణం. అయినా నేను ఎవరి కెరీర్‌ను నాశనం చేసాను? నేను నాశనం చేయగలిగితే.. అది నా కెరీర్‌ను మాత్రమే! అని సల్మాన్ వివరణ ఇచ్చాడు. ఈ ఎపిసోడ్ లో ప్రత్యక్షమైన షెహ్నాజ్ గిల్ ఎవరో పరిచయం అవసరం లేదు. బిగ్ బాస్ 13 లో పాపులర్ పోటీదారు. సల్మాన్ ఖాన్ కిసీ కా భాయ్ కిసీ కి జాన్(2023) తో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. వీరం రీమేక్ గా రూపొందించిన ఈ సినిమా డిజాస్టరైన సంగతి తెలిసిందే.

# సోలో రిలీజ్ రష్మిక మూవీకి కలిసి వచ్చేనా..?





టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలుగుతున్న రష్మిక మందన్న మరో వైపు బాలీవుడ్‌లోనూ వరుస సినిమాలతో అలరించే ప్రయత్నం చేస్తోంది. 2022లో 'గుడ్ బై' సినిమాతో బాలీవుడ్‌లో అడుగు పెట్టిన రష్మిక మందన్న ఆ సినిమాతో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. పుష్ప సినిమాతో వచ్చిన క్రేజ్‌తో హిందీలో వరుస ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా బ్యాక్ టు బ్యాక్ సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. 2023లో మిషన్ మజ్ను సినిమాతో వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయినా కూడా రణబీర్ కపూర్ హీరోగా తెలుగు దర్శకుడు సందీప్ వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో హీరోయిన్‌గా నటించింది. యానిమల్ సినిమా దాదాపుగా వెయ్యి కోట్ల రూపాయల వసూళ్లు సాధించడంతో పాటు, రష్మికకి మంచి స్టార్‌డం తెచ్చి పెట్టింది.యానిమల్ తర్వాత బాలీవుడ్ నుంచి మరిన్ని సినిమా ఆఫర్లు వస్తున్నాయి. రష్మిక ఒప్పుకోవాలే కానీ ఏడాదికి రెండు మూడు బాలీవుడ్ సినిమాలను చేసే అవకాశాలు వచ్చాయట. కానీ రష్మిక మాత్రం ఆచితూచి సినిమాలు చేస్తూ వచ్చింది. ఛావా సినిమాతో మరో బ్లాక్ బస్టర్‌ను బాలీవుడ్‌లో అందుకున్న రష్మిక మందన్నకి సల్మాన్ ఖాన్ తో నటించిన సికిందర్ సినిమా చాలా పెద్ద నిరాశను మిగిల్చింది. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన సికిందర్ మూవీ బాక్సాఫీస్ వద్ద పెద్ద ఫ్లాప్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈమె చేతిలో బాలీవుడ్ మూవీ 'థామ' ఉంది. వచ్చే నెలలో దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా విషయమై రష్మిక చాలా నమ్మకంగా కనిపిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు.టాలీవుడ్ సినిమాలకు సంక్రాంతి, దసరా సీజన్ అత్యంత కీలకమైనది అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా సంక్రాంతికి వచ్చే ఫ్యామిలీ సినిమాలు ఈజీగా వంద కోట్ల వసూళ్లు రాబట్టే అవకాశాలు ఉన్నాయి. బాలీవుడ్‌లోనూ అదే సెంటిమెంట్ ఉంది. అయితే సంక్రాంతికి కాకుండా హిందీ సినిమాలు దీపావళికి వస్తే భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉంటాయి. బాలీవుడ్ స్టార్స్ లో ఎక్కువ శాతం మంది తమ సినిమాను ఏదో ఒక దీపావళికి తీసుకు రావాలని ఆశ పడుతారు. ప్రతిసారి మాదిరిగానే ఈ సారి కూడా దీపావళికి మూడు నాలుగు సినిమాలు బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద పోటీకి నిలుస్తాయని అనుకున్నారు. కానీ అనివార్య కారణాల వల్ల సినిమాలు ఆలస్యం అవుతూ వచ్చి, చివరకు 2025 దీపావళికి కేవలం రష్మిక మందన్న, ఆయుష్మాన్ ఖురానా కలిసి నటించిన 'థామ' సినిమా మాత్రమే విడుదల కాబోతుంది.దీపావళికి వస్తుందని ఆశించిన ధురంధర్ సినిమాను వాయిదా వేశారు. క్రిస్మస్ కానుకగా ఆసినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా కాంతార చాప్టర్ 1 సినిమాను సైతం 2025 దీపావళికి వస్తుందని అంతా భావించారు. కానీ ధురంధర్ సినిమా మాదిరిగానే కాంతార సినిమా దీపావళి బరిలో నిలవడం లేదు. ఇతర హిందీ సినిమాలు ఏవీ కూడా దీపావళికి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. దాంతో థామ సినిమా సోలో రిలీజ్ కానుంది. రష్మిక మందన్న ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లో నిరాశ పరిచిన నేపథ్యంలో ఈ సినిమాపై చాలా ఆశలు పెట్టుకుని అభిమానులు ఎదురు చూస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తున్న రష్మిక మందన్నకి థామా సినిమా హిట్ అయితే తప్ప ముందు ముందు రాబోతున్న సినిమాలకు మార్కెట్ క్రియేట్ అయ్యే పరిస్థితి లేదు.

# నాని.. ఆ రెండిటి లెక్క వేరే లెవెలా..?




న్యాచురల్ స్టార్ నాని ది ప్యారడైజ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను నాని ఇప్పటివరకు తీసిన సినిమాలన్నిటి కన్నా ఎక్కువ బడ్జెట్ తో తీస్తున్నారు. నాని కూడా కథ బాగా రావడతో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వట్లేదని టాక్. ది ప్యారడైజ్ సినిమా నాని కెరీర్ లోనే హైయ్యెస్ట్ బడ్జెట్ రాబోతుంది. ఈ సినిమాతో మరోసారి తన మాస్ స్టామినా ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు నాని. ప్యారడైజ్ సినిమా 2026 మార్చి ఎండింగ్ కి రిలీజ్ ప్లాన్ చేశాడు నాని.ఈ సినిమా తర్వాత నాని సుజిత్ డైరెక్షన్ లో ఒక స్టైలిష్ యాక్షన్ సినిమా చేస్తాడని టాక్. ఓజీ తర్వాత సుజిత్ నానితో చేయడం ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమాను డివివి దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారట. నాని ది ప్యారడైజ్ ఒక లెక్కగా వస్తుంటే దాన్ని మించేలా నాని సుజిత్ సినిమాతో రాబోతున్నాడు. నెక్స్ట్ సమ్మర్ ది ప్యారడైజ్ రిలీజ్ అవ్వడం ఆలస్యం నాని సుజిత్ సినిమా మీద ఫోకస్ చేస్తాడని తెలుస్తుంది. ఐతే నాని కూడా ఈ రెండు సినిమాలతో తన మార్కెట్ ని మరింత పెంచుకోవాలని చూస్తున్నాడు.అందుకే రాబోతున్న రెండు సినిమాలు ఒకదాన్ని మించి మరొకటి అనిపిస్తాయట. శ్రీకాంత్ ఓదెల ది ప్యారడైజ్ అయితే వేరే లెవెల్ లో ఉంటుందని ఇప్పటికే సినిమా ప్రోమోలతో అర్థమైంది. ఇక సినిమా వస్తే ఎలాంటి హంగామా చేస్తుందో చూడాలి. సినిమాలో నాని జడల్ రోల్ లో దుమ్ము దులిపేస్తాడని టాక్.సుజిత్ ఓజీ తర్వాత చేయబోతున్న నాని సినిమా కూడా భారీ స్థాయిలో ఉండబోతుందట. ఈ సినిమా మేజర్ పార్ట్ యూరప్ లో ఉంటుందట. సినిమాలో సౌత్ ఇండియా స్టార్ ఒకరు ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తారని టాక్. మొత్తానికి నాని ప్లానింగ్ మరోసారి టాక్ ఆఫ్ ది టాలీవుడ్ గా మారింది. టైర్ 2 హీరోల్లో నానినే కంటిన్యూగా సక్సెస్ ఫుల్ సినిమాలు చేస్తూ వస్తున్నాడు. తప్పకుండా నాని ఈ రెండిటితో కూడా తన మార్క్ హిట్ అందుకుంటాడని అంటున్నారు. ఐతే నాని నుంచి దసరా సినిమా వస్తేనే సర్ ప్రైజ్ అయిన ఆడియన్స్ ఈసారి ది ప్యారడైజ్ లో ఊర మాస్ సినిమా వస్తుంది.సుజిత్ సినిమా విషయంలో కూడా యాక్షన్ బ్లాక్స్ నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ ఉందట. ఈ సినిమాల అప్డేట్స్ నాని ఫ్యాన్స్ ని సూపర్ ఎగ్జైట్ అయ్యేలా చేస్తున్నాయి.

# చైనా వాల్ దాటిన 'మిరాయ్' పాప



చూస్తుండగానే చైనా వాల్ దాటేయబోతోంది ఈ కొత్తమ్మాయ్. మిరాయ్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా దేశాలన్నీ చుట్టేయబోతోంది.చూస్తుండగానే చైనా వాల్ దాటేయబోతోంది ఈ కొత్తమ్మాయ్. మిరాయ్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా దేశాలన్నీ చుట్టేయబోతోంది. ముంబైలో ఒక్క ఛాన్స్ అంటూ అవకాశాల కోసం వెతికిన ఈ మోడల్ కం నటి, ఉన్నట్టుండి తేజ సజ్జా సినిమాతో వరల్డ్ ఫేమస్ కాబోతోంది. కొత్తమ్మాయ్ అయినా కానీ తనవైన వన్నె చిన్నెలు, గ్లామరస్ లుక్ తో మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం ఏ నోట విన్నా ఈ అమ్మడి లక్ గురించే గుసగుస. పేరు రితిక నాయక్. ఢిల్లీలోని ఒడియా కుటుంబంలో జన్మించిన ఈ ప్రతిభావని టాలీవుడ్ లో వరుస అవకాశాలు అందుకుంటోంది. 2019లో ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ యొక్క 12వ సీజన్‌ను గెలుచుకున్న తర్వాత వినోద పరిశ్రమలో బిగ్ డ్రీమ్స్ ని నెరవేర్చుకోవడానికి ప్రయాణం ప్రారంభించింది. కాలేజ్ డేస్ నుంచే నటన అంటే ఈ భామకు ఆసక్తి. ఆరంభం అశోక వనంలో అర్జున కళ్యాణం (2022)తో తెరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో వసుధగా తనదైన అద్భుత నటనతో యువతరాన్ని ఆకట్టుకుంది. విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి విద్యాసాగర్ చింత దర్శకత్వం వహించారు. ఈ రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామాలో రితిక నటనకు ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత రవితేజ ఈగిల్ లో కీలక పాత్ర పోషించినా పెద్దగా గుర్తింపు దక్కలేదు. ఇప్పుడు మిరాయ్ చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా పాపులరైపోతోంది. హనుమాన్ చిత్రంతో తేజ సజ్జా పాన్ ఇండియా స్టార్ గా గుర్తింపు తెచ్చుకోవడంతో ఇప్పుడు ఇది ఈ భామకు కూడా కలిసొస్తోంది. మిరాయ్ కథ, విజువలైజేషన్ పాన్ ఇండియా అప్పీల్ తో అలరించడంతో మార్కెట్లో ఈ మూవీపై బోలెడంత బజ్ పెరిగింది. ఇక ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొడితే, తేజ సజ్జాతో పాటు రితిక నాయక్ దశ తిరిగిపోతుందని కూడా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి కొత్తమ్మాయే అయినా, సినిమా రిలీజ్ తర్వాత అమాంతం తన రేంజ్ మారిపోతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇక రితిక ఇప్పటికే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సినిమాలోను అవకాశం అందుకుంది. ఈ ఏడాది మార్చిలో ఈ సినిమా ప్రారంభమైంది. చూస్తుండగానే మిరాయ్ పాప చైనా వాల్ దాటేస్తోంది.. దేవీశ్రీ పాడిన పాటలోని ఒక అద్భుతమైన సింగిల్ లైనర్ వర్ణనలా ఇండస్ట్రీలో దూసుకుపోతోంది

Editor, Printed, Published and Legibly as Owned by RACHAKONDACHANDRASEKHAR RAO, HNO. 1-128-2, RACHANAPALLI, ANANTHAPUR, ANDHRA PRADESH - 515004, Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP, Editor : RACHAKONDA CHANDRA SEKHAR RAO. PRGI Registration No : "APTEL/25/A2839",. E-mail : yuvatharamtelugudaily@gmail.com, Cell : +9199899 24749.